బ్యాంక్ పనిమీద హైదరాబాద్ హెడ్డాఫీసుకి వెళ్ళాల్సొచ్చింది. చాలాకాలానికి తిరిగి హైదరాబాద్ వెళ్ళడం ఇదే.

విశాఖపట్నం రాకముందు హైదరాబాద్‌లో రెండేళ్ళు పనిచేసాను. అక్కడనించి విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్ అయ్యింది. ఈ మధ్య కాలంలో హైదరాబాద్ వెళ్ళలేదు. అందుకే మా మేనేజర్ పని చెప్పగానే హైదరాబాద్ చూసినట్లూ వుంటుంది. పాత స్నేహితుల్ని కల్సినట్టూ వుంటుందని వెంటనే బయలుదేరి వచ్చాను.

హెడ్డాఫీసులో పని చూసుకుంటూ తిరుగుతున్న సమయంలో నారాయణరావు ఎదురయ్యాడు.

నారాయణరావూ, నేనూ ఒకే రూంలో వుండి, ఒకే బ్రాంచిలోపనిచేసాం యిదివరకు.

నేను యింకా నాలుగు రోజులూ హైదరాబాద్‌లోనే వుంటానని చెప్పాక వాడు చాలా ఆనందపడ్డాడు.

నిజం చెప్పాలంటే, వాడిని చూసాక నాకూ ఎంతో సంతోషం కలిగింది.

నారాయణరావు రాత్రి వాళ్ళింటికి డిన్నర్‌కి పిలిచాడు.



# మచ్చ

కాళివీరరాఘవులు

విజానికి డిన్నర్లకీ. పార్టీలకీ వెళ్ళే టైం లేదు. నా పర్సనల్ పనులుకూడా వున్నాయి. కానీ నారాయణరావు పెళ్ళికి నేను వెళ్ళలేక పోయాను. కనీసం అతని శ్రీమతిని చూసి నట్టుకూడా వుంటుందని సరే నన్నాను.

నారాయణరావుకి ప్రామిస్ చేసినట్టుగా సరిగ్గా ఏడు గంటలకి ఆటోలో అతడి యింటి ముందు దిగాను.

గేటు తెరిచి తోటలోంచి యింటివైపు కదిలాను.

కాలింగ్ బెల్ నొక్కిన క్షణం తర్వాత తలుపులు తెరుచుకున్నాయి.

గుమ్మంలో నారాయణరావు భార్య హావణిక నిల్చునివుంది.

"ఎవరు మీరు?" అన్నట్టు చూసిందామె.

"నా పేరు విజయ్. నారాయణరావు...."

"ఓహ్ మీరా. రండి లోపలికి" అందామె హాల్లోకి నడుస్తూ.

నేను ఆమెని అనుసరించాను.

"ఆయన ఫోన్‌చేసి చెప్పారు. మీరు వస్తారని. కూర్చోండి" అందామె.

నేను మౌనంగా కూర్చున్నాను.

"ఆయన వచ్చే టైం అయ్యింది. మీరు ఈ పత్రికలు చూస్తుండండి" అని కొన్ని పుస్తకాలు నా ముందు టీపాయ్ మీదుంచి హాలుకి ఆనుకునివున్న ఓగదిలోకి వెళ్ళిందామె.

హాలంతా ఒకసారి కలియచూసాను.

పొందికగా అందంగా అలంకరించబడింది హాలు.



ఇల్లాలుని చూసి ఇల్లు చూడమన్నారు అందుకే" అనుకున్నాను.

చేతిలోకి ఓ పత్రికతీసుకుని. పేజీలు తిప్పసాగాను.

హావణిక ట్రేలో కూల్‌డ్రింక్స్ తీసుకొచ్చి ఒక గ్లాసు నాకు అందించి తాను ఒక గ్లాసు తీసుకుని సోఫాలో కూర్చుంది.

ఆమె మర్యాదలకి నా మనసు సంతోషంతో వూగిసలాడింది.

నారాయణరావు అదృష్టవంతుడు. మంచి ఉద్యోగం. చక్కని యిల్లు. అందమైన భార్య జీవితంలో మనిషికి యింతకన్నా కావల్సిందే వుంది అనిపించింది. నాకు కొద్దిగా జెలసీ అనిపించింది.

క్షణాలు గడుస్తున్నాయి. నారాయణరావు జాడ మాత్రం లేదు. నన్ను రమ్మని చెప్పి అతను ఎందుకు రాలేదో అర్థం కావడంలేదు.

ఎనిమిదయింది.

నాకు చికాకు కలిగింది. వెధవ - రమ్మని పిలిచి తను యింటికి రాకుండా. ఎక్కడ ఏం రాచకార్యం వెలగబెడుతున్నాడో-స్టుపిడ్. నాకు కోపం వస్తోంది.

"నేను వెడతాను" అన్నాను ఆమెతో. నాకెందుకో ఇబ్బందిగా అనిపిస్తోంది.

"అదేమిటండీ. భోజనానికి వచ్చి అలాగే వెళ్ళిపోతారా ఏమిటి? ఆయన వచ్చేస్తారు" అందామె చిన్నగా నవ్వుతూ.

"లేదండీ. నాకు అర్జెంట్ పనులున్నాయి వెళ్ళాలి" అన్నాను నేను చిరాకు కప్పి పుచ్చుకుంటూ.

"పోనీ మీకు వడ్డిస్తాను. భోజనం చేసేయండి" అందామె.

ఫరవాలేదు. నేను వెళతాను!" అన్నాను సోఫాలోంచి లేచి నిలబడుతూ.

"ఇంత దూరం వచ్చి మా యింట్లో భోజనం చేయకుండా వెడతారా! మీరిద్దరూ ప్రాణ స్నేహితులని ఆయన చెప్పారు!"

భోజనానికి ఏవుందండి. నేనింకా నాలుగు రోజులు ఈ వూళ్ళోనే వుంటాను. మీ చేతి వంట రుచి చూసాకే వైజాగ్ వెడతాను"అని మృదువుగా చెప్పి బయటపడ్డాను.

* * *

మర్నాడు నారాయణరావు లంచ్ టైంలో కలిసాడు.

సారీరా విజయ్. అనుకోని పని తగిలి ఆఫీసులోనే వుండి పోవాల్సొచ్చింది. చాలా లేటయిపోయింది. ఇంటికి ఫోన్ చేసా కానీ లైన్ ఫాల్ట్ వుందనుకుంటా. కనెక్షన్ దొరకలేదు" అన్నాడు.

వాడి మాటల్లో సిన్సియారిటీ కనబడింది.

"ఇవ్వాళ యిద్దరం కల్సివెడదాం. సాయంత్రం నేను వచ్చి నిన్ను తీసుకెడతాను. అయినా నేను రానంత మాత్రాన - యింట్లో భోజనం చెయ్యడానికేవిట్రా. నువ్వు వెళ్ళిపోయావని హావణిక చాలారాద్ధాంతం చేసింది. మనం ఈ రోజు మిస్ కాకూడదు."

"సరే" అనక తప్పలేదు నాకు.

ఆ సాయంత్రం నాలుగు గంటలకి నేను రిజర్వ్ బ్యాంక్‌కి వెళ్ళాల్సివచ్చింది. అక్కడ ఎంతసేపు వుండాల్సివస్తుందో నాకే తెలియదు. అందుకే నారాయణరావుకి ఫోన్‌చేసి వాడిని తిన్నగా యింటికి రమ్మని. నా పని అయ్యాక నేను డైరెక్టుగా ఇంటికి వస్తానని చెప్పాను.

ఆరు గంటలకి పని పూర్తి చేసుకుని ఆటో వేసుకుని నారాయణరావు ఇంటికి బయలుదేరాను.

నారాయణరావు ఇంట్లోలేడు. బ్యాంక్‌నించి వచ్చాక. ఎవరో వస్తే. వాళ్ళతో పనిమీద బయటకు వెళ్ళాడట. ఓ గంటలో వచ్చేస్తానని చెప్పాడట. నేను వస్తే. వెళ్ళిపోకుండా వుండమని మరీ మరీ చెప్పాడట. హావణిక చెప్పింది.

నాకు కొంచెం ఆశ్చర్యం. కొద్దిగా కోపం వచ్చిన మాట వాస్తవం. వాడు బలవంతం చెయ్యకపోతే వాడింటికి వచ్చేవాడ్నికాదు. నాకున్న ఏ పాత కేసునో దువ్వేవాడ్ని.

వాడి మూలంగా నిన్న వస్తువదుకోవాల్సొచ్చింది. ఇవ్వాళా అంతే కాబోలు అనుకున్నాను. వాడు యింట్లో వుండుంటే బాధపడకపోదును.

హావణిక వంటింట్లో వంట ప్రయత్నంలో వుంది.

నాకు డైవర్షన్ కావాలనిపించి వస్తూ వస్తూ మార్కెట్‌లో కొన్న హస్తసాముద్రికం పుస్తకం చదవడం ప్రారంభించాను.

కాస్సేపటికి హావణిక నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటూ వచ్చింది.

"సారీ. మీకు బోర్ కొట్టిందనుకుంటా" అందామె ఎదురుగావున్న సోఫాలోకూర్చుంటూ.

నేను నవ్వాను.

"బోరు కొట్టకుండా ఇదిగో ఈ పుస్తకాన్ని పారాయణం చేస్తున్నా" నవ్వుతూ చేతిలోని పామిస్ట్రీ బుక్‌ని చూపించాను ఆమెకి.

"మీరు హస్త సాముద్రికులా?" అడిగిందామె ఆశ్చర్యంగా.

"సరదాగా స్టడీ చేస్తున్నాను" అన్నాను.

"స్టడీ చేసినంత మాత్రాన ఏమీరాదు! మీకు చేయిచూసి జ్యోతిష్యం చెప్పడం కొంతైనా వచ్చుండాలి" అంది హాసిణిక.

"అఫ్‌కోర్స్ కొద్దిగా వచ్చుకానీ ఎక్స్‌పర్ట్‌ని కాదు."

"నా చెయ్యి చూడండి" అందామె కొద్దిగా ముందుకి వంగి చేయి చాపుతూ.

అలా వంగడంలో ఆమె పవిట భుజాల మీంచి జారింది. కనిపిస్తున్న ఆమె గుండెలకేసి అప్రయత్నంగా చూసాను. ఆమె పవిట సరిచేసుకుంది.

ఆ లిప్తకాలంలోనే లోనెక్ జాకెట్ బంధాల నించి బయటపడాలని విశ్వప్రయత్నం చేస్తున్న ఆమె బిరువైన వక్షోజాలు నా కళ్ళని చెదరగొట్టాయి. నాకొద్దిగా బాలెన్స్ తప్పింది.

కొద్ది క్షణాల సేపు నా కళ్ళకి విందుచేసిన ఆమె నున్నని కొబ్బరి మామిడికాయల్లాంటి పాలిండ్లు నా మనస్సుని హత్తుకుపోయాయి.

అప్రయత్నంగా ఆమె నున్నని చేతిని అందుకున్నాను.

"నాకు అంతగా రాదండీ. కనక చెప్పించి వినాలి!"

"అలాగేలెండి!" గోముగా అందామె.

నా చూపులు ఆమె అరచేతిమీద వాలాయి.

లేత గులాబి రంగులో వుండ ఆమె అరచేయి. సన్నని పొడవాటి నాజూకైన ఆమె వేళ్ళు తామర తూడుల్లా వున్నాయి.



మనోజ్‌కుమార్ చాలా ప్రిన్సిపల్స్ వున్న నటుడు. ఆతడు ఏ చిత్రానికయినా పని చేసేటప్పుడు కుటుంబ సభ్యులెవరూ అతడిని డిస్టర్బ్ చేయడం ఇష్టపడడు.

అందుకే అతడి ఇంటి వద్దనుంచి ఎవరూ అతడికి ఫోన్ చెయ్యరు.

గత ముప్పైరెండేళ్ళుగా మనోజ్‌కుమార్ కోసం స్టూడియోకి గాని, షూటింగ్ స్పాట్‌కి గాని అతడి ఇంటినుంచి ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదు.

**-కె.**

ఆమె చేతినిచూస్తుంటే ముద్దులతో ముంచెత్తాలనిపిస్తోంది.

ఆమె చేతి స్పర్శ తగలగానే నా వొళ్ళు ఝల్లుమంది.

ఆమెకేసి చూసాను.

కుతూహలంగా తన అరచేతివంక చూసుకుంటోందామె.

ఆమె అరచేతిలో అతి తక్కువ రేఖలు స్పష్టంగా, నిర్దుష్టంగా వున్నాయి.

"మీరు చాలా అదృష్టవంతులు. చదువులో కన్నా మీరు మంచి ఆర్టిస్టుగా రాణిస్తారు. మీకు ఏదో ఒక ఆర్టు వచ్చుండాలి" అన్నాను నేను.

"నిజమే.... నేను వీణ నేర్చుకున్నాను" అందామె చిన్నగా నవ్వుతూ.

"మీది వెన్నలాంటి మనసు. పదిమందికి సాయం చేయాలనుకుంటారు.




ఆమె విస్ఫారిత నేత్రాలతో మౌనంగా చూస్తూ శ్రద్ధగా వింటోంది.

ఆమె సుతిమెత్తని చేయి నా చేతిలో నిరాటంకంగా నలుగుతోంది. కావాలనే నేను అలా నలుపుతున్నాను. ఆమె ఏ విధంగానూ అభ్యంతరం చెప్పడం లేదు. నా మనసు-కళ్ళని విదిలించుకోవడానికి రెడీగా వుంది. అందుకే ఏదో ఒక బాణం విసిరి ఆమె మనసుని చెదరగొట్టాలి. ఆమె అందం నన్ను విపరీతంగా చేస్తోంది. ఇంత అందమైన పెళ్ళాన్ని ఇంట్లో పెట్టుకుని నారాయణరావు రోడ్లమీద ఎందుకు తిరుగుతున్నాడో అర్థం కావడం లేదు.

"కానీ మీరు ఏదో ఒక తీరని వ్యథతో బాధపడుతున్నారు అవునా?" అన్నాను. ఆమెలోని రియాక్షన్ కోసం చూడ్డం మొదలు పెట్టాను.

హాసిణిక కళ్ళు నేల వాలిపోయాయి.

ఆమె సమాధానం చెప్పలేదు.

"ఆ బాధకూడా తాత్కాలికమే లెండి" అన్నాను.

ఆ మాటతో ఛివ్వున తలెత్తిందామె. ఆమె కళ్ళు వింతగా ప్రకాశించాయి.

దట్టమైన నల్లని కనుబొమలు. విశాలమైన నేత్రాలు. కోటేరులాంటి ముక్కు. మన్మధుని విల్లులాంటి పెదవులు. చిన్న గెడ్డం. గెడ్డం పక్కన చిన్న పుట్టుమచ్చ - అందంగా చాలా ఆకర్షణీయంగా వుందామె మొహం.

తిరిగి నాలో చిరు సంచలనం.

నాకెందరో ఆడవాళ్ళతో స్నేహం వుంది.

ఆ స్నేహాన్ని వడకగది అందాలకి మలుచుకోగలిగిన సౌందర్య పిపాసిని.

నాకింకా పెళ్ళి కాలేదు.

బ్రహ్మచారి ముదిరినా అన్న సామెత నాకు వర్తించదు.

కారణం నేను స్ఖలిత బ్రహ్మచారిని.

రోజుకో ఆడదానితో అనుభవం పొందకపోతే నిద్ర పట్టదు నాకు.

హైదరాబాద్ అసలు వచ్చిందికూడా కొన్ని పాత కేసుల్ని కలుసుకుని ఎంజాయ్ చేయాలని. ఇప్పటికే రెండు రోజులు నారాయణరావు యింటి చుట్టూ తిరగడానికి వేస్టయిపోయాయి.

హాసిణిక అందం నన్ను రెచ్చగొడుతోంది. మనసు-ఆమెతో అనుభవం కావాలని ఉబలాటపడుతోంది.

నారాయణరావుకి నా గురించి తెలుసు.

వాడు నాకు ఒకప్పుడు రూమ్మేటు. ఏ అమ్మాయైనా గదికివస్తే వాడు సెకండ్ షో సినిమాకి పోయేవాడు.

హాసిణిక నా స్నేహితుడి భార్య.

కానీ....కానీ.... ఏం చేయను?

ఆమెను నా దారిలోకి వీలైనంత త్వరగా మలుచుకోవాలి.

అలోపుగా నారాయణరావు రాకుండావుంటే అంతే చాలు.

గెడ్డం పక్క పుట్టుమచ్చ ఆమెకు మరింత అందాన్ని సంతరించిది.

సడెన్‌గా అడిగాను.

"మీకు వీపుమీద పుట్టుమచ్చ వుందా?"

"నా వీపుమీద పుట్టుమచ్చవుంటే నాకెలా కనిపిస్తుంది" అంది హాసిణిక.

ఆమె విశాల నేత్రాలు మందార పుష్పాల్లా విచ్చుకున్నాయి.

ప్రత్యూషంలో మందారపూరేకులపై జాలువారుతున్న హిమబిందువుల్లా ఆమె కంటిపాపలు వింతగా మెరుస్తున్నాయి.

ఆమె కళ్ళలోవున్న ఆకర్షణకి, నేను పూర్తిగా పిచ్చి వెధవనై పోతున్నాను.

"ఒకవేళ అక్కడపుట్టుమచ్చవుంటే, దాని రంగు, సైజునిబట్టి దానివల్ల కలిగే ప్రభావం తెలుసుకోవచ్చు" అన్నాను. ఆమె పెదవులని అందుకోవాలని ఆరాటంగా వుంది.

నా పెదవులలో చిరు ప్రకంపన.

నా వెచ్చని చేతిలో ఆమె చల్లని హస్తం.

నన్ను వివశుడ్ని చేస్తోంది-ఆమె అందం.

"పుట్టుమచ్చ వుందేమో. నన్ను చూడనివ్వండి" ధైర్యంచేసి అన్నాను.

నా మాటలకి ఆమె సిగ్గుపడిందేమో-ఆమె చెంపలు గులాబుల్లా ఎరుపెక్కాయి. కనురెప్పలు రెపరెపలాడుతుండగా ఓసారి నాకేసి చూసి నేలకేసి చూస్తూ కాలి బ్రొటన వేలితో నేలపైన రాస్తోంది.

ఆమె ఔననలేదు-కాదనలేదు.

ఎలా చూపించాలో తెలీని సందిగ్ధతతో కాబోలు మౌనంగా వుండిపోయింది. ఆ మౌనాన్ని అంగీకారంగా తీసుకోవాలి. అవకాశం దొరికింది. దాన్ని చేజారి పోనివ్వకూడదు.

ఆమె చేతిని వదిలి సోఫాలోంచిలేచి ఆమె కూర్చున్న సోఫా వెనక్కి వెళ్ళి ఆమె వెనుకగా నిలబడ్డాను.

పడగ విప్పిన త్రాచులా ఆమె వాలు జడ నల్లగా నిగనిగలాడుతోంది.

ఆమె తల వంచుకుని కూర్చుంది. నేను ఆమె వెనక్కివెళ్ళినా ఆమె అలాగేకూర్చుంది. అంటే ఆమెకి అభ్యంతరంలేదని తెలుస్తోంది.

"కొంచెం జడ ముందుకి వేసుకుంటారా?" లేని మర్యాద వొలకబోస్తూ అన్నాను.

ఒక్క క్షణం ఆగి- తర్వాత చేత్తో జడని ముందుకి వేసుకుందామె.

ఆమె కింది పళ్ళతో పెదవిని బిగబట్టడం గమనించాను.

నాకు తెలిసిపోయింది. నేను గెలుస్తున్నాను నునుపైన ఆమె వీపుపంక చూసాను.

రెండు మూడంగుళాల వెడల్పుపట్టీలావున్న జాకెట్టు ఆమె వీపుని పూర్తిగా మరుగుపరచలేకపోతోంది.

నా చూపులు మరికొంచెం క్రిందికి జారాయి.

ఆమె పొట్టమీదపడిన చిరుముడతలు పాల సముద్రతరంగాల్లా వున్నాయి. వాటి ఎత్తువల్లాలను తడిమిచూడాలన్న కోరికతో మనసు బుసకొడుతోంది.

మెల్లగా ఆమె జాకెట్ హుక్స్‌మీద చేతులు వేసాను.

ఆమె జడకొసని చేతి వేలికి చుట్టుకుంటోంది.

విజృంభించాను.

ఆమెనించి ఏ విధమైన తిరస్కారంలేదు.

నా చేతి వేళ్ళు చకచకా ఆమె జాకెట్ హుక్స్‌ని విప్పదీసాయి.

లోపల నల్లని బ్రా!

దాన్ని ఒక్కసారిగా తెంపెయ్యాలన్నంత ఆవేశం.... ఉద్రేకం....

"వుందా?" అడిగింది ఆమె.

ఆ గొంతులో ఒణుకు నాకు అర్థం అవుతోంది.

నా పెదవులపై విజయగర్వంతో నవ్వు కదలాడింది.

"బ్రా-పట్టీ అడ్డుగా వుంది. దాని కింద వుందేమో!"

"చూడండి" ఆమె గుటక మింగింది.

బ్రా హుక్ తీసాను.

విశాలమైన వీపు.... కడిగిన ముత్యంలా

పెదవులు తడవుతున్నాయి.

అలాగే చూస్తున్నాను.

"మీరుచూడ్డానికా.... చెప్పడానికా అన్నీ విప్పదీసారు" అంది.

"చూడ్డానికే" అంటూ కిందికి వంగి వీపుపైన ముద్దుపెట్టుకుని, వెనకనించి ఆమెచేతుల కిందుగా చేతులు ముందుకి పోనిచ్చి ఆమె హిమవత్ పర్వత శిఖరాలని అందుకున్నాను.

ఆ శిఖరాలలో చలనం.... దాని కర్థం నాకు బాగా తెలుసు.

ఆమె అనుచ్ఛాదిత వీపుపైనా, మెడపైనా నిమురుతూ, గుండెలని రాస్తూ, వత్తుతూ....

ఆమె వూపిరి బరువుగా విడుస్తోంది.

ఇప్పుడు నా మనసునిండా హాసిణికే.

ఆమె కళ్ళు అరమోడ్పులయ్యాయి.

అందమైన కలువపూలలాంటి ఆమె ముఖంపై మంచు బిందువుల్లా స్వేదం అలుముకోసాగింది.

ఉన్నట్టుండి నా చేతుల్లోంచి తప్పించుకుని



సల్మా ఆగా భర్త జావెద్ షబనాఅజ్మీని పెళ్ళి చేసుకుని ఆమెను వదిలేశాక సల్మా చాలా మంది సంసారాలను చెడగొట్టిందని చాలా మందికి తెలిసిపోయింది. కానీ సల్మా మాత్రం నేను కొంతమంది పెళ్ళయిన మగాళ్ళతో తిరిగిన మాట నిజమే కానీ దాని వల్ల ఎవరి సంసారాలు చెడిపోలేదు, అని అంటోంది.





పోలీసులతో ఒక అమ్మాయి ఇలా అంది "నా వెనుక ఒకతను వెంటబడ్తూ నీ అంత అందమైన అమ్మాయిని నేను చూడలేదంటూ గొడవ చేస్తున్నాడు. అతన్ని అరెస్ట్ చేసి కేసు పెట్టండి."

"ఇంత చిన్న అబద్ధానికి కేసు నిలవ దమ్మా" చెప్పాడు పోలీస్.

—పి. శ్రీరామచంద్రమూర్తి

వెళ్ళిపోయింది. అంతవరకు వీధి తలుపులు తీసివున్నాయన్న ధ్యాస నాకు లేదు. ఇంత వరకూ వచ్చాక అడుగు వెనక్కి వేసేదిలేదు.

ఆమె వెళ్ళిన గదివైపు అడుగులు వేసాను.

గుమ్మంలో నుంచుని గదిలోకి చూసాను.

డబుల్ కాట్ మీద బోర్లా పడుకుని కనిపించింది హావణిక. జాకెట్ వీ, బ్రాసరీ వి హుక్స్ పెట్టుకోలేదు.

బయట తలుపులు బిగించి లోపలికెళ్ళి అలాగే పడుకొందంటే అర్థం ఏమిటి? తన పర్యలంటే ఇష్టం లేకపోతే గది తలుపులు వేసేసుకొనేది.

నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ మంచాన్ని సమీపించాను.

బోర్లా పడుకునివున్న ఆమె ఎత్తయిన పిరుదులు కవ్విస్తున్నాయి.

నా చేయి అప్రయత్నంగా ఆమె పిరుదుల మీద వేసి గట్టిగా వత్తాను.

ఆమె కదలలేదు. ఆమె శరీరంలో కంపన నాకు తెలుస్తూనే వుంది.

అంతే-

ఆమె పక్కలోకూర్చుని కనిపించిన చోటునంతా ముద్దుల వర్షంతో తడిపేయడం ప్రారంభించాను.

చేత్తో ఆమెను వెల్లకిలా తిప్పాను.

కళ్ళుమూసివుంచి వెల్లకిలా తిరిగిందామె.

బ్రాసరీ తొలగిపోయి నగ్నంగాకనిపిస్తున్న పాల కొండలు....

ఆమె లేత గులాబీ పెదవులలోని మధురసాన్ని ఆత్రంగా పీలుస్తూ పాలకొండలని తడిమాను.

ఒకటి. రెండు. పది. ఇరవై ముద్దులవరంపరలో ఆమెను తడిపాను.

అప్పుడు.... అప్పుడు....

ఆమె చేయి నా తలపైవేసి గుండెలమీదికి లాక్కుంది.

ఆమె చేతులతో నన్ను బలంగా బంధించింది.

అంతటి బలం ఆమెకెక్కడిదో?

కాళ్ళతో నా శరీరాన్ని బిగించి పట్టుకుంది.

నా తలని ఆమె బిగువైన గుండెల మధ్య గట్టిగా అదుముకుంది. నాకు వూపిరి తీసుకోవడం కష్టమైపోతోంది. ఎన్నో వందల మందితో నాకు అనుభవం వుంది. కానీ ఈ అనుభవంలో క్రొత్తదనం నన్ను మరింత రెచ్చగొడుతోంది.

ఒక్కసారి ఆమెను బలంగా బిగించి పట్టుకున్నాను.

"ఓహ్" అందామె మత్తుగా.

ఆమె నా వీపుపైన చేత్తోరాస్తూ అడిగింది.

"రాత్రికి వుండిపోకూడదూ" అని ఆశ్చర్యంగా చూసాను.

"నారాయణరావు వస్తాడు" అన్నాను.

ఆమె చెంపపైన కొరుకుతూ నవ్వింది.

"రారు. వరంగల్ వెళ్ళారు పనిమీద. రేపు రాత్రికిగానీరారు"

ఆ రాత్రి అక్కడే వుండిపోయాను.

ఒకటి

రెండు

మూడు

నాలుగు

ఐదుసార్లు ఆమెని నా అనుభవంలోకి పూర్తిగా తీసుకున్నాను.

పర్నాడు వెళ్ళాలనిపించకపోయినా. నారాయణరావు రాకముందే వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను.

నేను బయలుదేరుతూ హావణికకేసి చూసాను.

ఆమె మొహంలో తృప్తితోపాటు నేను వెళ్ళిపోతున్నానన్న బాధ కనబడింది.

"వెళ్తున్నాను" చెప్పాను.

"థాంక్స్" అంది జీరబోయిన గొంతుతో. మెల్లగా. ఆమె కళ్ళు వింతగా మెరుస్తున్నాయి.

వెనక్కి తిరిగి చూడకుండా బయటకు నడిచాను.

❀ ❀ ❀

మూడు నెలల తర్వాత నారాయణరావు ఉత్తరం రాసాడు.

డియర్ విజయ్.

నీకు ఎక్కువ రాయను.

నువ్వు వచ్చినప్పుడు నిన్ను పిలిచి నేను ఇంటి దగ్గర లేకుండా ఎందుకు వెళ్ళిపోయానో నీకు తెలీదు.

నాకు హావణికకీ పెళ్ళయి నాలుగేళ్ళయ్యింది.

మాకు పిల్లలు లేరు.

లోపం నాదేనని డాక్టరు చెప్పాడు. ఈ రహస్యం హావణికకి తెలీదు.

ఆమెకు పిల్లలంటే చాలా యిష్టం.

ఆమెతో నేను సాంసారిక జీవితం గడుపుతున్నా. నావల్ల ఆమెకు పిల్లలు పుట్టరని నాకు తెలుసు.

నీ సంగతి నాకు తెలుసు.

పది నిముషాలు ఆడదానితో ఒంటరిగా మాట్లాడితే-నువ్వు సరెండరు చేసుకోగలవు.

అందుకే నిన్ను పిలిచి నేను ఇంటి దగ్గర లేకుండా తప్పించుకున్నాను. నీకు అవకాశం కలిగించాలని.

ఇప్పుడు హావణికకి మూడో నెల.

విత్ థ్యాంక్స్

నారాయణరావు

ఆ వుత్తరం పూర్తిగా చదివి నిర్ఘాంత పోయాను. ఇంకెప్పుడూ హైదరాబాద్ వెళ్ళకూడదని.

వెళ్ళినా నారాయణరావుని కలుసుకోకూడదని.

కానీ....

మరో ఆర్నెల్ల తర్వాత ఈ ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్న నా ప్రతి రూపాన్ని చూసుకోవాలన్న తపనకూడా అదే క్షణంలో నాలో ప్రారంభమైంది. ❀

